www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -363 బుధవారం 26 మార్చి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# స్పీకర్‌దే నిర్ణయం


## ఎంఎల్ఎల ఫిరాయింపుపై సుప్రీంకోర్టు



- గతంలో ఉన్నత ధర్మాసనాల తీర్పులను ఎలా తిరిగి రాయగలమని ప్రశ్న
- పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తి అయిందంటూ దెప్పిపొడుపు
- తదుపరి విచారణ ఏప్రిల్ 2 వ తేదీకి వాయిదా

న్యూఢిల్లీ,మార్చి 25,ప్రజావినికిడి:
తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు చర్య తీసుకునేందుకు తగిన సమయం అని చెప్పలేదని.. అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. పిటిషనర్ల తరపు న్యాయవాదులను ప్రశ్నించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరపున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని.. నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరపున లోకసభ ఎన్నికల్లో పోటీ- చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో... నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని.. అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు.మిగతాది 2లో...

## పీఎం కిసాన్ అనర్హుల నుంచి రూ. 416 కోట్లు రికవరీ







- అనర్హుల ఏరివేతకు సంబంధించి చర్యలు చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం
- ఆధార్, ఆదాయపుపన్ను, ఆర్థిక మంత్రిత్వ శాఖల సమాచారంతో అనర్హుల ఏరివేత కార్యక్రమం
- ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వఉద్యోగుల నుంచి రికవరీ

2లో

## ప్రసాదంపై జీఎస్టీ రద్దు

- : ప్రకటించిన నిర్మలా సీతారామన్
- రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఆర్థిక బిల్లు 2025పై చర్చ
- ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు జీఎస్టీ వర్తించబోదని వెల్లడి
- ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ/డిజిటల్ పన్నును రద్దు చేయనున్నట్లు వెల్లడి



2లో

## జమిలి ఎన్నికలపై ఏర్పాటైన జేపీసీ గడువు పొడిగింపు

- రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనం కు జేపీసీ ఏర్పాటు
- ఏప్రిల్ 4వ తేదీతో ముగియనున్న జేపీసీ కాలపరిమితి
- గడువు పొడిగిస్తూ తీర్మానం ప్రతిపాదించిన బీజేపీ ఎంపీ పీపీ చౌదరి
- వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు గడువు



2లో

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్


- ముగ్గురు మావోయిస్టులు హతం
- మృతుల్లో అగ్రనేత సుధాకర్అలియాస్ సుధీర్
- ఆయనస్వస్థలం వరంగల్ జిల్లాలోనితర్లపల్లి



## విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం


- రిక్రూట్‌మెంట్లు పెరిగినా..డ్రాపౌట్స్ పెరగడమేమిటి
- ప్రభుత్వ తీరును నిలదీసిన బిజెపి ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి
- తమ హయాంలో విద్యావ్యవస్థను పటిష్టం చేశామన్న హరీష్ రావు

హైదరాబాద్,మార్చి 25,ప్రజావినికిడి:
టీచర్ల రిక్రూట్‌మెంట్ జరిగినా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ పెరగడం ఏమిటని తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేశారు. బడ్జెట్ పద్దులుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా వాడీవేడి చర్చ సాగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 26 వేల మందిని మాత్రమే రిక్రూట్ చేసిందని, ఇక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే క్రెడిట్ తీసుకుంటుందని రాకేశ్ రెడ్డి విమర్శించారు. అంతమందిని రిక్రూట్ చేశారని చెబుతున్నారు. కానీ గతంలో ఒక్కటే కాలేజీ ఉండేది. ఇప్పుడు 100కు పెరిగాయి. కానీ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మౌలిక సదుపాయాలు ఇంకా గణనీయంగా అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు. మిగతాది 2లో...



## రైతుల ఖాతాల్లో రూ.500కోట్లు

మంగళవారం ఒకరోజే రూ. 200కోట్లుజమ



హైదరాబాద్ : రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 3 ఎకరాల నుండి 4 ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా నిధులు రూ. 500 కోట్లు విడుదల చేసింది. మంగళవారం ఒక్కరోజే రూ. 200 కోట్లు రైతుల ఖతాల్లో జమచేసింది. మరో రెండు రోజుల్లో నాలుగు ఎకరాల వరకు రైతు భరోసా పూర్తి చేయనుంది. ఆ తర్వాత 4 నుంచి 5 ఎకరాల వరకు రైతుల ఖాతాల్లో జమచేయనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 54 లక్షల 74 వేల రైతులకు రూ. 4,666.57 కోట్లు రైతు భరో సా నిధులు విడుదల చేసింది.

## అసెంబ్లీలో లిక్కర్ లొల్లి

### మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ మంత్రిప్రశాంత్‌రెడ్డి మధ్య వాగ్యుద్ధం

- బెల్టుతీయాలన్న ప్రశాంత్‌రెడ్డి
- ఆదాయంకోసం అడ్డగోలుగా లిక్కర్ ధరలుపెంచుతున్నారని ఆరోపణ
- రేషన్‌షాపుల్లో లిక్కర్ విక్రయించిన చరిత్రమీదని మంత్రి శ్రీధర్‌బాబు ఫైర్
- బెల్టు షాపులను పెట్టిందే నాటిబిఆర్ఎస్ ప్రభుత్వమనిప్రత్యారోపణ లిక్కర్ అమ్మకాలనునాలుగింతలు పెంచిన ఘనత బిఆర్ఎస్‌దే : మంత్రి జూపల్లి



హైదరాబాద్:మార్చి 25,ప్రజావినికిడి:
కొత్త మద్యం పాల సీ, బెల్టు షాపుల నిర్వహణపై అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ రేట్లు అడ్డగోలుగా పెంచుతోందని, కొత్త మద్యం పాలసీని వెంటనే విత్ డ్రా చేసుకోవాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.మిగతాది 2లో...



## ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం



మహబూబ్‌నగర్,మార్చి 25,ప్రజావినికిడి:
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి పలు రెస్క్యూ టీంలు రేయింబవళ్లు వారి ఆచూకీం కోసం పనిచేస్తున్నాయి.

మిగతాది 2లో...

# పీఎం కిసాన్ అనర్హుల నుంచి రూ. 416 కోట్లు రికవరీ

న్యూఢిల్లీ,మార్చి 25,ప్రజావినికిడి:
పీఎం కిసాన్ సమ్మాన్ నిధి అనర్హుల నుంచి రూ. 416 కోట్లు రికవరీ చేసినట్లు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. ఈ పథకంలో అనర్హుల ఏరివేతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.పీఎం కిసాన్ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ. 6 వేలను మూడు విడతల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. 2019లో ఈ పథకం ప్రారంభం కాగా, ఇప్పటి వరకు 19 విడతల్లో రూ. 3.68 లక్షల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ పథకం ప్రారంభంలో స్వీయ ధృవీకరణ ఆధారంగా లబ్ధిదారుల పేర్ల నమోదుకు అనుమతించారు. ఇప్పటికే 100 శాతం ఆధార్ సీడింగ్ పూర్తి చేయగా, ఆధార్, ఆదాయపన్ను శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖల వద్ద ఉన్న సమాచారంతో అనర్హులను ఏరివేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలో ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, చట్టబద్ధ పదవుల్లో ఉన్నవారు ఈ పథకం కింద లబ్ధిపొందితే వారి నుంచి రికవరీ చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. ఈ పథకం ద్వారా లబ్ధి పొందే రైతుల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, పీఎం కిసాన్ ఆన్‌లైన్ పోర్టల్‌లో స్వయంగా రిజిస్టర్ చేసుకోవచ్చని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి తెలిపారు.

## ప్రసాదంపై జీఎస్టీ రద్దు

న్యూఢిల్లీ,మార్చి 25,ప్రజావినికిడి:
జీఎస్టీ నుండి ఆలయ ప్రసాదాలను మినహాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై జరిగిన చర్చలో ఆమె ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా ఆమె పలు కీలక విషయాలను వెల్లడించారు. దేవాలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలపై జీఎస్టీ వర్తించదని ఆమె స్పష్టం చేశారు.అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులలో నెలకొన్న అనిశ్చితిని తొలగించే క్రమంలో ఆన్‌లైన్ ప్రకటనలపై విధిస్తున్న ఈక్వలైజేషన్ లెవీ/డిజిటల్ పన్నును రద్దు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇది కూడా ఒకటి.

### మొత్తం 35 సవరణలకు అనుమతి

## లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లుకు ఆమోదం


న్యూఢిల్లీ, మార్చి 25,ప్రజావినికిడి:ఆన్ లైన్ ప్రకటనలపై 6 శాతం డిజిటల్ పన్నును రద్దు చేయడంతో పాటు 35 ప్రభుత్వ సవరణలతో ఫైనాన్స్ బిల్లు 2025ను లోక్ సభ ఆమోదించింది. దీంతో బడ్జెట్ ఆమోదం పక్రియ లోక్‌సభలో పూర్తయింది.ఇక రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లు పై చర్చ జరగనున్నది. రాజ్యసభ కూడా ఆమోదిస్తే 2025-26 బడ్జెట్ ఆమోదం పక్రియ పూర్తయినట్లే.. 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం స్పాన్సర్ చేస్తున్న పథకాలకు రూ 5,31,850.21 కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ కేటాయింపు రూ. 4,15,356.25 కోట్లు-మాత్రమే. కేంద్ర ప్రభుత్వ రంగ పథకాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 16.29 లక్షల కోట్లు- కేటాయించారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల వాటా, గ్రాంట్లు-, రుణాలు, కేంద్రం ప్రాయోజిత పథకాల కింద విడుదల చేసే మొత్తంతో సహా రాష్ట్రాలకు బదిలీ అయ్యే నిధులు రూ. 25,01,284 కోట్లు-. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు- 4.4శాతంగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు- 4.8 శాతంగా అంచనావేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి) రూ. 3,56,97,923 కోట్లు-గా అంచనా వేశారు. జాతీయ గణాంక సంస్థ విడుదల చేసిన ఈ ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం జిడీపీ రూ. 3,24,11,406 కోట్లు-. అంటే కొత్త ఆర్థిక సంవత్సరంలో జిడిపీ 10.1 శాతం ఎక్కువగా ఉంటుందని అంచనా.

## జమిలి ఎన్నికలపై ఏర్పాటైన జేపీసీ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, మార్చి 25,ప్రజావినికిడి:
జమిలి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) కాలపరిమితిని పెంచేందుకు లోక్‌సభ అంగీకరించింది. జమిలి ఎన్నికల కోసం లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం జేపీసీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాజాగా, బీజేపీ ఎంపీ పీపీ చౌదరి ప్రతిపాదించిన గడువు పెంపు తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. రాబోయే వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు గడువును పొడిగించింది.39 మంది ఎంపీలతో ఏర్పాటు చేసిన జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేస్తోంది. ఇందులో లోక్‌సభ నుంచి 27, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. వాస్తవానికి ఈ కమిటీ కాలపరిమితి ఏప్రిల్ 4న ముగియనుంది. ఈ బిల్లుపై చేయాల్సిన పని ఇంకా మిగిలి ఉందని అధికార వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో జేపీసీ గడువు పొడిగించే తీర్మానానికి లోక్ సభ ఈరోజు ఆమోదం తెలిపింది.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

దుమ్ముగూడెం: చత్తీస్‌గఢ్ రా ష్ట్రం, బీజాపూర్, దంతెవాడ జిల్లా ల సరిహద్దు ల్లో మంగళవారం ఉదయం ఎన్‌కౌంటర్ చో టు చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టుల హతమయ్యారు. మృతుల్లో మా వోయిస్టుల సౌత్ జోన్ సెంట్రల్ కమిటీ సభ్యు డు (ఎస్‌జడ్‌సిఎం), మా వోల అగ్రనేత అంకేసరపు సారయ్య అలియాస్ సుధాకర్ అలియాస్ సుధీర్ అలియా స్ అలియాస్ సోన్నాయి అలియాస్ మురళి (58)కూఏడా ఉన్నారు. తెలంగాణలోని వరంగల్ జిల్లాలోని తర్లపల్లికి చెందిన సుధాకర్‌పై రూ.25 లక్షల రివార్డు ఉంది. నిఘా వర్గాల పక్కా స మాచారం మేరకు ఇంద్రావతి నది



తీరాన భా రీ సంఖ్యలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో రెండుజిల్లాలకు చెందిన సిఆర్‌పిఎఫ్, డిఆర్‌జి సంయుక్త బలగాలు 500 మందితో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ సందర్భంగా మావోల మృతదేహాలతో పాటు ఐఎన్‌ఎస్‌ఎఎస్ రైఫిల్స్, భారీఎత్తున పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎదురుకాల్పులు జరిగిన ప్రాంతంలో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని దంతెవాడ ఎస్‌పి గౌరవ్ రాయ్, ఏఎస్‌పి ఆర్‌కె బర్మాన్ తెలిపారు. సెర్చింగ్ ఆపరేషన్ ముగిసిన అనంతరం చనిపోయిన మావోయిస్టుల మృతదేహాల గుర్తింపు ప్రక్రియ చేపడతామని డిఐజి కమ్లోచన్ కశ్యప్ తెలిపారు. ఇదిలావుండగా, ఈ నెల 20న భారీ ఎన్‌కౌంటర్‌లో బీజాపూర్ కాంకేర్ జిల్లాలోని 30 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది ఇప్పటివరకు చోటుచేసుకున్న పలు ఎన్‌కౌంటర్లలో 90 మందికి పైగా నక్సల్స్ మృతి చెందారు.

# విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)
ఆయన తన ప్రసంగంలో విద్యా వ్యవస్థలో ఏర్పడిన లోపాలను ఎత్తిచూపారు. పదేళ్లలో 6,000 ప్రభుత్వ స్కూళ్లు మూతపడ్డాయని, గత ఏడాది లోపలే 1,800 స్కూళ్లు మూతపడిన విషయం గమనార్హమని చెప్పారు. అప్పుడు బంగారు తెలంగాణ అని చెప్పారు, ఇప్పుడు వజ్రాల తెలంగాణ అంటున్నారు. కానీ విద్యా రంగం మాత్రం దిగజారిపోతోంది. 1931 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేకుండా ఉన్నాయి. ఇన్ని వేల కోట్ల బడ్జెట్ పెట్టినా పరిస్థితి మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కూళ్లపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారు. స్కూళ్లలో ఒకటే బాత్రూం ఉంటుంది, అక్కడ పందులు తిరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు ఎలా ప్రభుత్వ స్కూళ్లలో చదవగలరని అన్నారు. తల్లిదండ్రులు అప్పు చేసి ప్రైవేట్ స్కూళ్లకు పంపించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాలని పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. విద్యాశాఖ సీఎం వద్ద ఉంది. కానీ సీఎం దగ్గర చాలా పనులు ఉంటాయి. కాబట్టి ఈ శాఖను మరొకరికి అప్పగిస్తే మంచిది. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని మెరుగుపరిచే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేకపోతే డ్రాప్ ఔట్స్ సంఖ్య ఇంకా పెరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీనియర్ సభ్యుల సూచనలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రి-టైర్డ్ ఆఫీసర్ల సహాయంతో పాఠశాలల నిర్వహణను మెరుగుపర్చాలన్నారు రాకేశ్ రెడ్డి. స్కూళ్లకు కాంపౌండ్ వాల్, శుభ్రమైన వసతులు కల్పించాలని, బడ్జెట్ కేటాయింపులను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాల న్నారు. ఇకపోతే ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు.బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

# స్పీకర్‌దే నిర్ణయం

(మొదటి పేజి తరువాయి)
సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీ-సు ఇచ్చారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మూడు వారాల్లో రి÷-లపై ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని.. ఆ మూడు వారాలు, నోటీ-సులు ఎటు-వెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని.. ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా అని న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నవ్వుతూ చెప్పారు. స్పీకర్ క్వాషి జ్యూడిషియరీ అధికారాలతో ఉన్నారని.. రాజ్యాంగ పరిరక్షణకు కట్టు-బడి ఉండాలని.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని న్యాయవాది సుందరం తెలిపారు. ఒకవేళ అది జరగడం లేదు అని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. అలాంటి సందర్భంలో.. రాజ్యాంగ పరిరక్షకులుగా కోర్టులు జోక్యం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు. స్పీకర్ క్వాషీ జ్యూడిషియరీ అధికారాలతో ఒక ట్రిబ్యునల్‌గా స్పీకర్ వ్యవహరించాలన్నారు. స్పీకర్ అధికారాల్లోకి వెళ్లాలని, ఆయన విధుల్లో జోక్యం చేసుకోవాలని కోరడం లేదని... కానీ, రాజ్యాంగ విధులు నిర్వర్తించాలని మాత్రమే తాము కోరుతున్నామన్న న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు కూడా స్పీకర్‌ను తగిన సమయం అని స్పష్టంగా చెప్పలేదన్నారు. అలాంటప్పుడు తాము వాటిని కాదని ఎలా ముందుకు వెళ్లగలమని.. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేం కదా అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడింది. న్యాయవాది సుందరం మాట్లాడుతూ... తగిన సమయం అనే విషయంలో ఒక్కో కేసులో ఒక్కో విధంగా నిర్ణయాలు జరిగాయన్నారు. కానీ, మూడు నెలల్లో నిర్ణయం తీసుకుని అమలు చేయాలని ఒక తీర్పులో సుప్రీంకోర్టు చెప్పిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రాజేంద్ర సింగ్ రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుందని... కేవలం నాలుగు వారాల్లోనే నిర్ణయం కూడా జరిగి పోయిందని తెలిపారు. రాజేంద్ర సింగ్ రాణా కేసులో మూడు నెలలు కాదని.. నాలుగు వారాలే అని స్పష్టం చేయడంతో.. అనర్హత వేటు- పడిందని ఆర్యామ సుందరం వెల్లడించారు. మరో కేసులో... తగిన సమయం అంటే నిర్ణయం స్పీకర్ మాత్రమే తీసుకోవాల్సి ఉంటు-ందనిని చెప్పిందని చెబుతూ.. పాడి కౌశిక్ రెడ్డి తరపున న్యాయవాది అరియామా సుందరం వాదనలను ముగించారు. అనంతరం తదుపరి విచారణను సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.బీఆర్ఎస్ తరపు న్యాయవాదులు సుమారు రెండు గంటల పాటు- సుదీర్ఘంగా వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ తరపు వాదనలు ముగియగా.. తదుపరి విచారణను ధర్మాసనం ఏప్రిల్ 2కు వాయిదా వేసింది.

## ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

(మొదటి పేజి తరువాయి) ఈ క్రమంలోనే మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

## ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జికి తొలగిన అడ్డంకులు

### 50లక్షలు మంజూరు చేసిన భట్టి

హైదరాబాద్,మార్చి 25,ప్రజావినికిడి: మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చొరవతో ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనులకు నిధులు మంజూరయ్యాయి. అర్ధాంతరంగా పనులు నిలిచిపోయి పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనుల నిమిత్తం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ.50లక్షలను మంజూరు చేశారు. దీనిపట్ల ఘట్‌కేసర్ జేఏసీ, మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న రైల్వే బ్రిడ్జి పనులను పూర్తి చేసేందుకు సహకరించాలని ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మాజీ మంత్రి మల్లారెడ్డినికి కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో డిప్యూటీ- సీఎం భట్టివిక్రమార్కను మల్లారెడ్డి కలిసి సమస్యను వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క.. రూ.50 లక్షలను మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. నిధులు మంజూరు చేయడం పట్ల భట్టి విక్రమార్క, మల్లారెడ్డికి ఘట్‌కేసర్ జేఏసీ చైర్మన్ మారం లక్ష్మారెడ్డి, సభ్యులు, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మాజీ మంత్రి మల్లారెడ్డి చొరవతోనే బ్రిడ్జ్ నిర్మాణం 80 శాతం పూర్తయిందని తెలిపారు. తన సొంత నిధులను కూడా బ్రిడ్జ్ నిర్మాణానికి కేటాయించడం ఆయన గొప్పతనానికి నిదర్శనం కొనియాడారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేంతవరకు సహకారం అందిస్తారని జేఏసీ, బీఆర్ఎస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అసెంబ్లీలో లిక్కర్ లొల్లి

(మొదటి పేజి తరువాయి)
ప్రభుత్వం కొత్త బ్రాండ్లు.. కొత్త బీర్లు, కొత్త బార్లు, కొత్త పబ్‌లు ఇదేనా ప్రభుత్వ పాలసీ అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపులు తీసేయాలని డిమాండ్ చేశారు. ఆదాయ మార్గా న్ని పెంచేందుకు బెల్టు షాపులను పెంచే ప్రయ త్నం చేస్తున్నారన్నారు. దీనికి శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలోనే అడ్డగోలుగా.. ఇష్టానుసారంగామద్యం అమ్మకాలు జరిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి రేషన్ షాపుల్లో కూడా లిక్కర్ సేల్స్‌కు పర్మిషన్ ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందన్నారు. బెల్టుషాపులపై వారి తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. 'బెల్టు షాపులు తామే తెచ్చామని ప్రశాంత్ రెడ్డి ఒప్పుకోవడం సంతోషకరమన్నారు. బెల్టు షాపులు తాము పెంచలేదని, అలాంటి వాటిని తాము ప్రోత్సహించమని స్పష్టం చేశారు. ప్రభుత్వంలో లీకేజెస్ ఉండొద్దు అనే ఆదాయం పెంచుతామన్నామని, బీఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా ఇష్టారాజ్యాంగా చౌక షాపుల్లో మద్యం అమ్మకాలు జరిగాయని ఆరోపించారు. ఎక్సైజ్ శాఖలో లీకేజెస్ లేకుండా సర్కార్ చేపడుతుందని, అడ్మినిస్ట్రేషన్ లో మార్పులు తీసుకువచ్చి రెవెన్యూ పెంచుకుంటామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.
బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్ దేనని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళంవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులపై మంత్రి జూపల్లి మండిపడ్డారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడిగిన మద్యం అమ్మకాలపై ప్రశ్నకు జూపల్లి సమాధానం ఇస్తూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో రూ. 9,000 కోట్లు ఉన్న మద్యం ఆదాయాన్ని 2023 వరకు రూ. 34,000 కోట్లకు ఎలా పెంచిందో అందరికీ తెలుసన్నారు. చట్టవిరుద్ధంగా బెల్ట్ షాపులను పెంచి వాటి ద్వారా అక్రమంగా మద్యం అమ్మించారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం స్మగ్లింగ్ ఆపడానికి దాడులు చేస్తోందని, ఫామ్ హౌస్‌లలో మద్యం తాగడాన్ని నిషేధించిందని సమాధానమిచ్చారు. ప్రశాంత్ రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమాధానం ఇస్తూ ఆర్‌ఆర్‌ఆర్ పనుల కోసం భూసేకరణ పనులకు అనుమతి వచ్చిందని, నిధుల విడుదలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని త్వరలోనే కలుస్తున్నామని చెప్పారు. విపక్ష నేతల నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయడం లేదనేది అబద్దం అని, హరీష్ రావు, కేటీఆర్ నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం, నూతన రోడ్లకు సరిపడా నిధులు కేటాయిస్తున్నామని వెంకటరెడ్డి సమాధానమిచ్చారు.
కెసిఆర్‌ను తాను ఎప్పుడూ కించపరచలేదు, ఇకపైన కూడా కించపరచను అని మంత్రి జూపల్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ అంటే ఉద్యమం నుంచి గౌరవం ఉందని, ఉద్యమాన్ని ముందుండి నడిపిన నాయకుడు అని అన్నారు. 1969లో 360 మంది చనిపోయినా తెలంగాణ రాలేదన్నారు. బిజెపి పాలనలో 3 రాష్ట్రాలు ఇచ్చారు. కానీ తెలంగాణ ఇవ్వలేదని వెల్లడించారు. సోనియాగాంధీ ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని స్పష్టం చేశారు. రాజకీయంగా దెబ్బతిన్నా సోనియాగాంధీయే తెలంగాణ ఇచ్చారు అని మంత్రి జూపల్లి అన్నారు. మరోవైపు రాష్ట్రంలో బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్‌దేనని విమర్శించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం 26 మార్చి 2025

# రంజాన్,ఉగాది పండుగల సందర్భంగా షాద్ నగర్ పోలీస్ శాఖ అధ్వర్యంలో శాంతి సమావేశం ఏర్పాటు..

**ముఖ్య అతిధులుగా ఏసీపీ రంగస్వామి, మున్సిపల్ కమీషనర్ సునీతా రెడ్డి..**






ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని బుగ్గారెడ్డి గార్డెన్ లో షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ అధ్యర్యంలో రంజాన్, ఉగాది పండుగలను పురస్కరించుకొని శాంతి సమావేశం
ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏసీపీ రంగస్వామి, మున్సిపల్ కమీషనర్ సునీత రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా శాంతి సమావేశం కు విచ్చేసిన హిందూ, ముస్లిం మతపెద్దలు, నాయకులు, యువకులు పాల్గొని హిందూ ముస్లిం ఐక్యత గురించి ప్రస్థావించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాద్ నగర్ ఇప్పటివరకు ఎలాంటి మతపరమైన సంఘటనలు జరుగలేదని ఇక్కడ అందరు శాంతి,ప్రేమ, ఐక్యత తో ఉంటారని తెలిపారు.అందరు పండుగలను శాంతియుతంగా, ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని అన్నారు.ఇక్కడ హిందూ ముస్లిం లు గంగా జమున తహజీబ్ ల కలిసి మెలిసి ఉంటారని తెలిపారు.నేటి సమాజం లో మనుషులకు కావలిసింది మంచి (ప్రవర్తన) కావాలని దాని వల్ల ఎలాంటి సంఘటనలు జరుగవని అన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మరియు మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ, ముందుగా హిందూ, ముస్లిం సోదరులకు రంజాన్,ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలకు పోలీస్ శాఖ మున్సిపల్ శాఖ సహకారం ఎప్పుడు ఉంటుందని,ప్రతి ఏరియాలో పోలీస్ బందోబస్త్ నిర్వహిస్తామని అలాగే దేవాలయాలు,మస్జీద్ ల వద్ద లైట్లు, పరిశుభ్రత గురించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ శాంతి సమావేశం లో పట్టణ సీఐ విజయ్ కుమార్, ఎస్సైలు రవీందర్ నాయక్,విజయ్, బీజేపీ నాయకులు అందె బాబయ్య,బెంది మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,రబ్ జామి, ప్రశాంత్,సయ్యద్ మాసూద్ ఖాజీ,అశ్రఫ్ హుస్సేన్,జమృద్ ఖాన్,సర్వర్ పాషా, ముబీన్ గోరి,అసద్ అలీ,వీర్లపల్లి అన్వార్,మాజీ సర్పంచ్ సలీం, పెంటనోళ్ల నర్సింహా, బిలాల్,జఫర్,ఆమెర్, అజ్జు,మున్నా, యూనుస్, మహబూబ్,అలీమ్ సఖిబ్,తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ కు మంత్రి పదవి ఇవ్వాలి..

**మూడు తరాల తర్వాత ఎస్టి నియోజకవర్గంలో ఆదివాసి ఎమ్మెల్యే.. తాజ మాజి మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం..**



**ప్రజావినికిడి,(ఖానాపూర్) మార్చి 25:** ఖానాపూర్ మండల కేంద్రం విశ్రాంతి భవనంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ రాజుల సత్యం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాబోయే మంత్రి వర్గ విస్తరణలో ఖానాపూర్ శాసన సభ్యులు ఖానాపూర్ ను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న డైనమిక్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు మంత్రి పదవి ఇచ్చి అడవుల జిల్లా అదిలాబాద్ కు న్యాయం చేయాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఖానాపూర్ నియోజకవర్గంతో పాటు ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి వేగంగా జరగాలంటే బోజ్జు పటేల్ కు మంత్రి పదవి ఇస్తే సాధ్యమవుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్ లు నాయకులు జన్నారపు శంకర్,పరిమి సురేష్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాష, మండల మైనార్టీ అధ్యక్షులు సలీం ఖాన్ లు పాల్గొన్నారు.

# పంచాయితి కార్యదర్శులతో సమీక్ష సమావేశం..



**ప్రజావినికిడి,((మంచిర్యాల): మార్చి25,**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల పరిషత్ కార్యాలయమందు జి.సత్యనారాయణ జైపూర్ మండల ఎంపీడీఓ,శ్రీపతి బాపురావు జైపూర్ మండల ఎంపీవో ఆధ్వర్యంలో పంచాయితి కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో గల ఎల్ ఆర్ ఎస్ 2020 లో భాగంగా దరఖాస్తుదారులకు స్వయంగా మొబైల్ ద్వారా సమాచారం చేరవేసి దరఖాస్తు దారుల సందేహాలు నివృత్తి చేశారు.మార్చి నెల చివరి వరకు అనగా 31/03/2025 లో దరఖాస్తు రుసుము చెల్లించివారికి 25% రాయితీ వర్తిస్తుంది అని దరఖాస్తుదారులకు తెలియజేశారు. మండలం లో గల ఎల్ఆర్ఎస్ 2020 దరఖాస్తుదారులకు స్వయంగా సమాచారం అందించాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు.ఈసమావేశంనకు జైపూర్ మండల ఎంపిడిఓ, ఎంపీఓ లతో పాటు వివిధ గ్రామ పంచాయతీల పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

# నాలుగోవ వారం మజ్జిగ పంపిణీ



**ప్రజావినికిడి,(మంచిర్యాల):మార్చి 25,**
జన్నారం యువ నాయకుడు ముడుగు ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం నాలుగోవ వారం కొనసాగింది. పట్టణంలో ప్రతి మంగళవారం వారసంత జరుగుతుంది.దీంతో జన్నారం పట్టణంతో పాటు వివిధ గ్రామాల నుండి చిరు వ్యాపారులు,ప్రజలు భారీగా తరలివచ్చారు. వారికి మేలు చేసేలా ప్రవీణ్ మజ్జిగను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం పీ టీ సీ రాగుల శంకర్,సీపీ ఎం నాయకురాలు మగ్గిడి జయ,గంగన్న,రిటైర్డ్ ఉపాధ్యయుడు భూమారావు, పలువురు ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# కోతుల బోను ప్రారంభం



**ప్రజావినికిడి,(మంచిర్యాల):మార్చి 25,:**జన్నారం రోటి గూడ శ్రీ గీతా స్వచ్చంద సంస్థ సభ్యుల సహకారంతో తీసుకవచ్చిన కోతుల బోనును మంగళవారం రోటి గూడ గ్రామ పంచాయతీ పర ప్రజల సమక్షంలో ప్రారంభించారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సభ్యులు కోరారు. బోను కావలసిన వారు సంప్రదించగలరు నిరటి శ్రీను (గీతానగర్ )6303034718ఉప్పు రాజన్న (టెంట్ హౌస్ )9951653760 లను సంప్రదించాలని రొటీగూడ శ్రీగీత స్వచ్చాందా సేవ సంస్థ సభ్యులు కోరారు.

# అల్లూరి సమాధిని సందర్శించిన

## ప్రముఖ రచయిత యండమూరి, దర్శకుడు కృష్ణవంశీ..!!





ప్రజావినికిడి,(అనకాపల్లి):
ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్,సినీ దర్శకుడు కృష్ణవంశీ సోమవారం అనకాపల్లి జిల్లా గోలుగొండ మండలం మేజర్ పంచాయితీ ఏజెన్సీ లక్ష్మీపురం గ్రామానికి విచ్చేసారు.స్థానిక నేనుసైతం చారిటబుల్ ట్రస్ట్ పౌండషన్ వ్యవస్థాపకుడు కుసిరెడ్డి శివతో కలిసి అల్లూరి సీతారామరాజు, గంటం దొర సమాధులు ఉన్న పార్కును సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవారిద్దరూ మాట్లాడారు.
ఈ సందర్భంగా యండమూరి వీరేంద్రనాథ్ మాట్లాడుతూ,కృష్ణవంశీ గొప్ప దేశ భక్తుడు,ఆయన అల్లూరి సమాధి వద్ద మోకాళ్లపై నిలబడి శిరస్సు వంచి నమస్కారం చెయ్యడం ఆయన భక్తి భావానికి నిదర్శనీయం,ఆ క్షణంలో ఆయన దర్శకత్వం వహించిన ఖడ్గం సినిమా గుర్తు వచ్చింది,దేశభక్తి కలిగినటువంటి చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడిగా కృష్ణవంశీ నిలిచారని అన్నారు.దర్శకుడు కృష్ణవంశీ మాట్లాడుతూ...ఎన్నో ఏళ్లుగా అల్లూరి నడయాడిన ప్రాంతాలను సందర్శించాలనే తపన ఉండేది, నేటితో ఆ కోరిక తీరింది. గోకరాజు నారాయణ రావు అనే ఒక పత్రిక ఎడిటర్ అల్లూరి చరిత పై 20 సంవత్సరాలు రీసెర్చ్ చేసి ఆకుపచ్చ సూర్యోదయం అనే పుస్తకం రాశారు.అది చదివిన తరువాత అల్లూరి సీతారామరాజు పోరాటం, కొనసాగించిన ప్రదేశాలను ఎలాగైనా సందర్శించాలనే పట్టుదల పెరిగిందన్నారు. అవకాశం ఉన్నంత మేర అల్లూరి చరిత్రతో మంచి చిత్రాన్ని తెరకెకెక్కించడానికి ప్రయత్నిస్తున్నానని అన్నారు.కార్యక్రమం అనంతరం నేను సైతం చారిటబుల్ ట్రెస్ట్ ఆధ్వర్యంలో కొయ్యూరు మండలంలో నివాసం ఉంటున్న అల్లూరి ప్రధాన అనుచరుడు గంటం దొర కుటుంభ సభ్యులను పరామర్శించి వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నేనుసైతం వ్యవస్థాపకులు కుసిరెడ్డి శివ పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయాలి

**సరూర్నగర్ మండలఎమ్మార్వో కు..భారత జాతీయ మహిళా సమాఖ్య వినతి పత్రం..**



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
సరూర్నగర్ మండల,పరిధిలో ఉన్న నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని సరూర్నగర్ మండలం మహిళా సమాఖ్య కమల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరుణ పై మీద పాల్గొని పై మీద మాట్లాడుతూ, సరూర్నగర్ మండల్ లో అనేకమంది ఇల్లు లేని వాళ్ళు గతంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కావాలని దరఖాస్తులు పెట్టుకున్నారు వారికి ఇంటింటికి సర్వే పేరుతో వెళ్లి బెడ్ రూమ్ వస్తుందని ఎంతోమందికి ఆశ పెట్టడంతో వారు ఎదురుచూస్తున్నారు. మళ్లీ అధికారులు ఎప్పుడు వస్తారు ఎలా తెలుస్తుంది అని జనాలు అయోమయంలో ఉన్నారు.అలాట్ అయినవారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇంకా ఇవ్వలేదు అప్లై చేసుకున్న వారికి ఎలాంటి హామీ లేదు దయచేసి అప్లై చేసుకున్న వారిలో ఎవరైతే నిజమైన అర్హులు ఉంటారో వారికి ప్రభుత్వమే ఆదుకొని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని ఎమ్మార్వో, లేనియెడల,సీనియర్ అసిస్టెంట్,రామ్ బాబు కు వినతి పత్రం అందజేసిన మహిళా సమైక్య సరూర్నగర్ మండల సమితి,విజ్ఞప్తి
కార్యక్రమంలో సరూర్నగర్ మండల నాయకులు బి.విజయ షమీం దేవిసుమలత తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎంటీఎస్ అత్యాచారయత్నం ఘటనలో

# అనుమానితుడు గుర్తింపు

**మేడ్చల్ జిల్లా గౌడవెల్లి గ్రామానికి చెందిన మహేశ్‌గా గుర్తింపు**
**ఫొటో చూపించగా సరిగ్గా గుర్తించలేకపోయిన బాధితురాలు**
**నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు**




హైదరాబాద్, మార్చి 25,ప్రజావినికిడి:
ఎంఎంటీఎస్ రైలులో జరిగిన అత్యాచారయత్నం ఘటనకు సంబంధించి పోలీసులు ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడు మేడ్చల్ జిల్లా గౌడవెల్లి గ్రామానికి చెందిన జంగం మహేశ్ అని గుర్తించారు. పోలీసులు నిందితుడి ఫొటోను బాధితురాలికి చూపించగా, ఆమె స్పష్టంగా గుర్తుపట్టలేకపోయినట్లు సమాచారం.
విచారణలో మహేశ్‌ను ఏడాది క్రితం అతని భార్య వదిలి వెళ్లిపోయినట్లు పోలీసులు గుర్తించారు. అతని తల్లిదండ్రులు కూడా మరణించారు. ఒంటరిగా ఉంటున్న మహేశ్ గంజాయికి బానిసయ్యాడని, అతడు గతంలో నేరాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.మూడు రోజుల క్రితం తెల్లాపూర్–మేడ్చల్ ఎంఎంటీఎస్ రైలులో మహిళల బోగిలో ఒంటరిగా ఉన్న బాధితురాలిపై ఒక యువకుడు అత్యాచారయత్నం చేయగా, ఆమె కొంపల్లి సమీపంలో రైలు నుంచి దూకి తప్పించుకుంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆమెను తొలుత గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం, మెరుగైన వైద్యం కోసం యశోద ఆసుపత్రికి తరలించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# గిరిజనుల సంస్కృతీ వారసత్వాలకు వేదికగా ట్రైబల్ మ్యూజియం..

## గిరి ఉత్పత్తులకు మ్యూజియం ద్వారా మార్కెటింగ్:మంత్రి పొంగులేటి..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో గిరిజనుల గొప్ప సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి మరింత అవకాశం ఏర్పడిందని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భద్రాచలం ట్రైబల్ మ్యూజియం బ్రోచర్‌ను మంగళవారం నాడు శాసనసభ ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ,ఈ మ్యూజియం గిరిజన సంప్రదాయాలను, వేషభాషలను,జీవన విధానాన్ని, హస్తకళలను,ప్రజా గీతాలను,ఆచార వ్యవహారాలను ప్రత్యేకంగా ప్రదర్శించేందుకు ఉపయోగపడుతుందన్నారు. భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మ్యూజియంను ప్రారంభిస్తామని వెల్లడించారు.
భద్రాచలం రామాలయం ఒక పవిత్ర క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది.దేశం నలుమూలల నుంచి భక్తులు ఇక్కడికి వచ్చి దర్శనం చేసుకుంటున్నారు. ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో భద్రాచలం పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుంది.ఇది స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని మంత్రి తెలిపారు. గిరిజన సంస్కృతి పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ,"గిరిజనుల జీవన విధానం, వారి సంప్రదాయాలు క్రమంగా మాయమవుతున్నాయి.మన వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడానికి ఇలాంటి మ్యూజియం ఎంతో అవసరం" అని మంత్రి అన్నారు.


భద్రాచలం ట్రైబల్ మ్యూజియం బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్నరాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

# ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయం

**ఎమ్మెల్సి నవీన్ రెడ్డి..**

**బీశ్వ క్రిష్ణయ్య ఉద్యోగ పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమం..**

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బీశ్వ క్రిష్ణయ్య..**



ప్రజావినికిడి,(షాద్ నగర్): ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయంగా నిలిచి పోతుంది అని ఎమ్మెల్సి నాగర కుంట నవీన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఫరుక్ నగర్ మండలం రాయికల్ గ్రామ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పదవి విరమణ పొందుతున్న బీశ్వ క్రిష్ణయ్య ఉద్యోగ పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బీశ్వ క్రిష్ణయ్య.ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న బీశ్వ క్రిష్ణయ్యను సన్మానించారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమం లో సభాధ్యక్షులు కే. శారద,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జయ్యమ్మా,యూటీఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటప్ప,పిఎసిఎస్ ఛైర్మెన్ బక్కన యాదవ్ మాజీఎంపీటీసీలు బిశ్వ రామక్రిష్ణ,అరుణ వెంకట్ రెడ్డి, నాయకులు విష్ణు గౌడ్,వెంకటేష్,శ్రీను, వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన రాచకొండ పోలీసు కుటుంబాలకు భద్రత నుండి ఆర్థిక సహాయం అందచేసిన రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
మంగళవారంరోజు రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ హరీష్ బాబు ప్రమాదవశాత్తూ చనిపోయిన అంబర్ పేట ఆర్మ్ హెడ్ క్వార్టర్ కానిస్టేబుల్ బాలకృష్ణ కుటుంబ సభ్యులకు కమిషనర్ ఎల్బీనగర్ లోని రాచకొండ క్యాంపు కార్యాలయం నందు భద్రత చెక్కులు అందజేయడం జరిగింది.కానిస్టేబుల్ హరీష్ బాబు భార్య ప్రియాంకకు 3 లక్షల తొంబై తొమ్మిది వేల నూట అరవై,ఇద్దరు మైనర్ పిల్లలకు చెరి రెండు లక్షలు, బాలకృష్ణ తండ్రి సత్తయ్యకు మూడు లక్షల తొంబై తొమ్మిది వేల నూట అరవై అలాగే తల్లి జయమ్మకు మూడు లక్షల తొంబై తొమ్మిది వేల నూట అరవై రూపాయల చెక్ లను భద్రత నుండి ఇవ్వడం జరిగింది.సిపి వారి యోగ క్షేమములు తెలుసుకొని వారికి రావాల్సిన పెన్షన్ తొందరగా వచ్చే విదంగా తగు చర్యలు తీసుకోవాలని మినిస్టిరియల్ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమములో రాచకొండ అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివకుమార్,పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఆలయాల కీర్తి కిరీటం.. జీవ కలశం..

**వైభవంగా అయ్యప్ప ఆలయ జీవ కలశం ఏర్పాటు..**

**బ్రహ్మశ్రీ రాజీవరు తంత్రిచే పునః ప్రతిష్టాపన ఉత్సవాలు..**

**హాజరైన కొత్తూరు మున్సిపల్ ఛైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, అయ్యప్ప భక్త సమాజం..**

**ప్రజావినికిడి,(నందిగామ):**
నందిగామ మండలం అయ్యప్ప స్వామి ఆలయ పునర్ నిర్మాణ ప్రతిష్టాపన ఉత్సవాలతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పూజా కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆలయంపై జీవ కళాశాన్ని ఏర్పాటు చేశారు.ఆలయాల కీర్తి కిరీటాన్ని ఆకాశాన్నంటేలా జీవకలశం వైభవం ఉట్టిపడుతోంది. బ్రహ్మశ్రీ రాజీవరు తంత్రి కరములచే ప్రాణ ప్రతిష్టాపన వైభవంగా సాగింది.అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ వేడుకలకు కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ మాజీ ఎంపీపీ మధుసూదన్ గౌడ్, సిద్దాపూర్ ఎల్లారం శేఖర్ రెడ్డి, మండలానికి చెందిన పలువురు నేతలు హాజరయ్యారు.



# ఆధ్యాత్మికత తోనే ప్రపంచ శాంతి..

**మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి..**

**అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధి పనులకు రూ.5,01,116/-లక్షల భారీ విరాళం..**

**షాద్ నగర్ నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధి తన వంతు సహాయం..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
ఆధ్యాత్మికతతోనే ప్రపంచశాంతి ముడిపడి ఉందని అందుకోసం దేవాలయాల నిర్మాణం జరగాలని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని అయ్యప్ప టెంపుల్ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఈనెల 26వ తేదీన అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆలయ పనులకు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి తన వంతు సహాయంగా రూ 5,01,116 లక్షల భారీ విరాళాన్ని అందజేశారు.ఈ మేరకు విరాళంకు సంబంధించిన చెక్కును ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తనకు ఆధ్యాత్మిక భావన ఎక్కువ అని అందుకే షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు,ఉమ్మడి మండలంలో ఎక్కడ ఆలయాలు నిర్మిస్తున్న వారికి తన వంతు సహాయాన్ని అందిస్తున్నానని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ రియాల్టర్ మామిడి యుగంధర్ రెడ్డి,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ ఎంపీటీసీలు కుమారస్వామి గౌడ్,చంద్రపాల్ రెడ్డి,బి లక్ష్మయ్య స్వామి,హరి జీవన్ స్వామి,శేఖర్ రెడ్డి స్వామి,మాజీ సర్పంచ్ లు జట్ట కుమార్,రవి నాయక్,బోకుల రాజు,నాగేందర్ రెడ్డి,నరసింహారెడ్డి, పాపిరెడ్డి,జయేందర్ రెడ్డి,చిర్రా రాజు,అశోక్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్, శ్రీరాములు,శంకర్ నాయక్,దర్శన్ నాయక్,అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఈనెల 26 లోపు మహిళా రైతులు వ్యవసాయ శాఖ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి..

**క్లస్టర్ ఏఈఓ అక్రం..**




**ప్రజావినికిడి, (మంచిర్యాల) జన్నారం మార్చి 25,**
జన్నారం26 లోపు మహిళా రైతులు వ్యవసాయ శాఖ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం జన్నారం మండలం,పలు గ్రామాలతోపాటు దేవుని గూడా క్లస్టర్ లోని ఏఈఓ అక్రమ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలోని మహిళా రైతుల కోసం ప్రభుత్వం ద్వారా అందించే పనిముట్లైనా బ్యాటరీ,మ్యానువల్, స్కేయర్లు,పవర్ స్ప్రేయర్,రొటేటర్ లాంటి పరికరాలను సబ్సిడీపై మహిళా రైతుల కోసం ప్రభుత్వం మంజురు చేస్తుందన్నారు. మండలంలోని మహిళా రైతులు ఈనెల 26 లోపు మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని అక్రమ్ కోరారు.

# వాటర్ వర్క్స్ అధికారులు బస్తీవాసులతో ఎమ్మెల్యే సమావేశం..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ఎల్బీనగర్ ఎమ్మెల్యే చంపాపేట డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ నందు డ్రైన్స్ నిర్మాణ పనుల్లో భాగంగా పర్యటించిన అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ముఖ్యంగా డ్రైన్స్ లెవెల్స్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని ఒక డ్రాయింగ్ రూపంలో నివేదిక ఇవ్వాలని కోరారు.దానిలో భాగంగా మంగళవారం రోజు వారీ క్యాంపు కార్యాలయంలో వాటర్ వర్క్స్ అధికారులు బస్తీవాసులతో సమావేశం నిర్వహించారు.దానిలో భాగంగా డ్రైన్స్ లెవెల్స్ మీద ఏ డ్రైన్ లైన్స్ ఎక్కడెక్కడ కలుస్తున్నాయో విషయం మీద అరా తీయడం జరిగింది.ముఖ్యంగా అట్టి బస్తీలో ఉన్న పశువుల దొడ్డి దగ్గర నుంచి క్రింద వరకు నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభం చేయాలని సూచించారు.అలాగే మిగతా గల్లీల లెవెల్స్ కూడా ఒకవైపు పశువుల దొడ్డి వైపు మిగతా క్రింద కలుస్తున్నాయని తెలిపారు.కావున మెయిన్ లైన్ మొదటగా వేయించడం జరుగుతుంది అని తెలిపారు.దాదాపు 140 రన్నింగ్ మీటర్స్ వరకు ఒక ఫీట్ దయా వేయించడం జరుగుతుంది అని తెలిపారు.తద్వారా మురుగునీటి సమస్యలు తీరుతాయి అని తెలిపారు.అనంతరం మిగతా గల్లీలలో కూడా నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు రమ్యభారతి,శ్రీనివాన్,నాయకులు చేగొని విఠల్ గౌడ్,సుంకోజు కృష్ణమాచారి, గోరిగే శ్రీనివాస్ గౌడ్,మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.



# రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల పద్ధతులు పాటించాలి..



**ప్రజావినికిడి, (మంచిర్యాల):జిల్లా జన్నారం మార్చి 25,**
జన్నారం మండలంలోని రైతులు పంటల సాగులో వ్యవసాయ యజమాన్య పద్ధతులు తప్పనిసరి వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. మంగళవారం మండలంలోని రైతులతో రైతు వేదిక రైతు వేదికలో అన్ని గ్రామాల రైతులతో పలు పంటల సాగు చేసే రైతు నేస్తం కార్యక్రమం పై రైతులు వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ అనిత,ఏఈఓ త్రిసంధ్య, దివ్య, సాయి,లవన్, అక్రమ్, రైతులు, పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# మద్యం ఆదాయం ఎలా పెంచారో తెలుసు

## వేముల ప్రశ్నలకు మంత్రి జూపల్లి సమాధానం



హైదరాబాద్,మార్చి 25,ప్రజావినికిడి:
బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్ దేనని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళంవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులపై మంత్రి జూపల్లి మండిపడ్డారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడిగిన మద్యం అమ్మకాలపై ప్రశ్నకు జూపల్లి సమాధానం ఇస్తూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో రూ. 9,000 కోట్లు ఉన్న మద్యం ఆదాయాన్ని 2023 వరకు రూ. 34,000 కోట్లకు ఎలా పెంచిందో అందరికీ తెలుసన్నారు. చట్టవిరుద్ధంగా బెల్ట్ షాపులను పెంచి వాటి ద్వారా అక్రమంగా మద్యం అమ్మించారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం స్మగ్లింగ్ ఆపడానికి దాడులు చేస్తోందని, ఫామ్ హౌస్‌లలో మద్యం తాగడాన్ని నిషేధించిందని సమాధానమిచ్చారు. ప్రశాంత్ రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమాధానం ఇస్తూ ఆర్ఆర్ఆర్ పనుల కోసం భూసేకరణ పనులకు అనుమతి వచ్చిందని, నిధుల విడుదలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని త్వరలోనే కలుస్తున్నామని చెప్పారు. విపక్ష నేతల నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయడం లేదనేది అబద్దం అని, హరీష్ రావు, కేటీ-ఆర్ నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం, నూతన రోడ్లకు సరిపడా నిధులు కేటాయిస్తున్నామని వెంకటరెడ్డి సమాధానమిచ్చారు.

-----------

# వాటర్ ట్యాంకర్‌ను ఢీకొన్న కారు అక్కడిక్కడే ఇద్దరు మృతి

సూర్యాపేటమార్చి 25,ప్రజావినికిడి: సూర్యాపేట హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అనంతగిరి మండలం శాంతినగర్ పరిధిలో హైవేపై మొక్కలకు నీళ్లు కొడుతున్న నీళ్ల ట్యాంకర్ లారీని ఇన్నోవా కారు వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులోని ఇద్దరు ఘటనాస్థలంలోనే చనిపోయారు. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సూర్యాపేట జిల్లాలో వరుస రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సరిగ్గా రెండు రోజుల క్రితమే.. ఆటోను ఓవర్ టేక్ చేయబోయిన ఆర్టీసీ బస్సు కారును ఢీకొట్టడంతో ఒకే కుటు-ంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటన సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం బీబీగూడెం వద్ద చోటు-చేసుకున్నది. దంపతులు, ఎనిమిదేండ్ల కుమార్తె ఘటనా స్థలంలోనే మృతి చెందగా.. తీవ్ర గాయాల పాలైన మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది.

----------------

# ఆస్తిపన్ను బకాయిలపై 50శాతం వడ్డీ రాయితీ

అమరావతి మార్చి 25, జర్నలిస్ట్ జర్నీ న్యూస్: ఏపీలో ఆస్తి పన్ను బకాయిదారులకు మున్సిపల్ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. ఆస్తి పన్నుపై వడ్డీలో రాయితీ ప్రకటిస్తూ ఎపి మున్సిపల్‌శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరు అంటే 31 ఏప్రిల్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న వడ్డీ బకాయిల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ మంగళవారం జీవో జారీ చేసింది. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, పేరుకు పోయిన కోట్లాది రూపాయల ఆస్తి పన్ను బకాయిల వసూళ్ల కోసం వడ్డీ రాయితీ నిర్ణయం తీసుకున్నట్టు- ప్రభుత్వం వెల్లడించింది.

----------------

# హోంశాఖ నా ఫేవరేట్: కోమటిరెడ్డి



హైదరాబాద్,మార్చి 25,ప్రజావినికిడి:మంత్రి పదవి వస్తదనే అనుకుంటున్నా... కెపాసిటీని బట్టి మంత్రులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. తాజాగా మీడియా చిట్‌చాట్‌లో ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. భువనగిరి ఎంపీ బాధ్యతలు ఇస్తే.. సమర్ధవంతంగా నిర్వహించానని గుర్తు చేశారు. తనకు హోంమంత్రి పదవి అంటే ఇష్టమన్నారు. ఏ పదవి వచ్చినా సమర్ధవంతంగా నిర్వహిస్తాని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడతానని స్పష్టం చేశారు.. నిన్న ఢిల్లీలో సీరియస్ గానే కేబినెట్ పై చర్చ జరిగినట్లు ఉందన్నారు. తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు ముహూర్తం దాదాపుగా ఖరారు అయింది. ఉగాది నాటికి విస్తరణ పూర్తి చేయాలని భావిస్తున్నట్లు- సమాచారం. గత ఏడాదిన్నరగా విస్తరణకు సంబంధించి అనేక ఊహాగానాలు వినిపించినప్పటికీ తాజాగా అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది. క్యాబినేట్ విస్తరణతో పాటు ఇతర పదవులు... నామినేటెడ్ పోస్టుల నిర్ణయం తీసుకోనున్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. సీఎంతో పాటు- డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. వీరంతా రాహుల్ గాంధీ, ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నాలుగు మంత్రి పదవులు ఎవరికి ఇవ్వలని నిర్ణయం తీసుకున్నారో తెలియాల్సి ఉంది.

# బైక్ రేసర్ వీరంగం

## కానిస్టేబుల్‌పై బీర్ సీసాతో దాడి



హైదరాబాద్,మార్చి 25,ప్రజావినికిడి:
బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బైక్ రేసర్ వీరంగం సృష్టించాడు. వేగం దూసుకెళ్లి ఓ కారును ఢీకొట్టడమే కాకుండా.. అడ్డు వచ్చిన పోలీస్ కానిస్టేబుల్‌పై బీర్ సీసాతో దాడి చేశాడు. పోలీసుల వివరాల ప్రకారం.. టోలి చౌకీ నుంచి వేగంగా దూసుకొస్తున్న బైక్ రేసర్ ఖాజా బంజారాహిల్స్‌లోని ఒమేగా హాస్పిటల్ వద్ద కారును ఢీకొట్టాడు. దీంతో కార్ డ్రైవర్, ఖాజా మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇదే సమయంలో బంజారాహిల్స్ పీఎస్‌లో డ్యూటీ- నిమిత్తం అదే రూట్‌లో వెళ్తోన్న కానిస్టేబుల్ శ్రీకాంత్ ఇద్దరినీ వారించే ప్రయత్నం చేశాడు. ఆగ్రహానికి గురైన బైక్ రైడర్ ఖాజా బీర్ బాటిల్‌తో కానిస్టేబుల్ శ్రీకాంత్‌పై దాడి చేశాడు. ఈ దాడిలో గాయపడ్డ కానిస్టేబుల్ శ్రీకాంత్‌ను పోలీసులు ఆసుప్రతికి తరలించారు. ఖాజాపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ శ్రీకాంత్ ఫిర్యాదు చేశాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న కానిస్టేబుల్ శ్రీకాంత్‌ను వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ పరామర్శించారు.

# 7 లక్షల సిమ్ కార్డులు,83 వేల వాట్సప్ ఖాతాలు బ్లాక్

న్యూఢిల్లీ, మార్చి 25,ప్రజావినికిడి:
డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ కేటుగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారు. ప్రజలను తప్పుతోవ పట్టించి డబ్బు కాజేస్తున్న వారి ఆట కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేంద్రహోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లోక్‌సభలో తెలియజేశారు.లోక్‌సభలో ఓ ప్రశ్నకు బండి సంజయ్ కుమార్ సమాధానమిస్తూ " ఈ ఏడాది ఫిబ్రవరి వరకు 7.81 లక్షల సిమ్ కార్డులు , 83 వేల వాట్సప్ ఖాతాలను నిలిపివేశాం. మొత్తం 2,08,469 ఐఎమ్ ఈఐలను భారత ప్రభుత్వం నిలిపివేసింది" అని సభకు తెలిపారు. " ఇంటర్నేషనల్ మొబైల్ ఐడెంటిటీ అనేది ప్రతి ఫోన్‌కు కేటాయించే ఒక ప్రత్యేక సంఖ్య. ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్ (14%ఎౌ% డిజిటల్ అరెస్టుకోసం వినియోగించే 3962 కి పైగా స్కైప్ ఐడీలు, 83,668 వాట్సాప్ ఖాతాలను ముందుగానే గుర్తించి బ్లాక్ చేసింది. 14%ఒ% నేతృత్వంలో సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ 2021లో ఏర్పాటైంది. ఇప్పటివరకు 13.36 లక్షలకు పైగా ఫిర్యాదులు అందాయి. దీని ద్వారా దాదాపు రూ.4386 కోట్లు కాపాడాం " అని తెలిపారు.

# ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు

## తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం



హైదరాబాద్,మార్చి 25,ప్రజావినికిడి:
తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. ఓ వైపు ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మరోవైపు అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తున్నాయి.. ఓ వైపు ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు.. రెండు మూడు రోజుల నుంచి తగ్గిన ఉష్ణోగ్రతలతో కాస్త ఉపశమనం పొందుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అలాగే.. కొన్ని ప్రాంతాల్లో ద్రోణి ప్రభావంతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. తెలంగాణలో 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశ ముందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ ఛత్తీస్ ఘడ్ నుండి మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక మీదుగా ఉత్తర కేరళ వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు తెలంగాణలో పొడి వాతావరణం ఉంటుంది.. ఆ తరువాత క్రమేపి రెండు నుండి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు గరిష్టంగా అదిలాబాద్ లో 38.3 కనిష్టంగా హైదరాబాద్ లో 33.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, ఖమ్మం, మహబూబ్ నగర్ లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఆదిలాబాద్..38.8, నిజామాబాద్..37.8, భద్రాచలం..37.2, ఖమ్మం..37.2, మహబూబ్ నగర్..35.6, నల్లగొండ..35.5, రామగుండం..35, మెదక్..34.6, హనుమకొండ..34.5, హైదరాబాద్..33.6 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. ఏపీలో ఠారెత్తిస్తున్న ఎండలు.. మంగళవారం ఏపీలోని 52 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. నేడు శ్రీకాకుళం జిల్లా -8, విజయనగరం జిల్లా-10, పార్వతీపురంమన్యం జిల్లా-12, అల్లూరి సీతారామరాజు జిల్లా-6, కాకినాడ-5, తూర్పుగోదావరి-6, ఏలూరు-2, ఎన్టీఆర్ జిల్లా 3 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉంది. సోమవారం అనంతపురం జిల్లా నాగసముద్రంలో 39.9ళీ%జ%, వైఎస్సార్ జిల్లా అట్లూరు 39.8, చిత్తూరు జిల్లా నింద్ర 39.7ళీ%జ%, నంద్యాల జిల్లా దొర్నిపాడు 39.6ళీ%జ%, ప్రకాశం జిల్లా గుంటుపల్లి 39.2 అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. అలాగే మూడు మండలాల్లో వడగాల్పులు వీచాయి. వేసవి అకాల వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరావతి వాతావరణ కేంద్రం సూచించింది.

# కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

**మేలో తల్లికి వందనం అమలు**
**2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం**
**రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి**
**ప్రజా సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యం కావాలి**
**విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలి**
**కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు**




అమరావతి, మార్చి 25,ప్రజావినికిడి:ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. మంగళవారం కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడుతూ.. డీఎస్సీపై స్పష్టత ఇచ్చారు. ఏప్రిల్ మొదటి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రకటిస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణతోనే డీఎస్సీ పోస్టుల భర్తీ ఉంటుందన్నారు. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్లు- ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మే నెల నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సచివాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతూ.. కలెక్టర్లు జిల్లా ముఖ్య నిర్వహణా అధికారులు అంటూ..ఏసీ రూమ్‌లకు కలెక్టర్లు పరిమితం కావద్దన్నారు.. సమస్యల పరిష్కారంలో కలెక్టర్లది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యమని వెల్లడించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ విధానమని తెలిపారు. కలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదని.. క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదన్నారు. సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలని అన్నారు. అప్పులు తెస్తే ఎంతకాలం కొనసాగిస్తామని ప్రశ్నించారు.వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదని.. అందుకే ప్రజలు కూటమికి తిరుగులేని తీర్పు ఇచ్చారన్నారు. ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. 9 నెలల్లో అనేక హామీలు అమలు చేస్తూ వస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా రూ.4 వేలు పింఛన్ లేదు.. మనం ఇస్తున్నామన్నారు. దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలకు పెంచామని చెప్పుకొచ్చారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని అన్నారు. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌తో అమరావతి అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్న క్యాంటీన్లతో రూ.5కే భోజనం అందిస్తున్నామని.. దీపం-2 కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. చెత్త పన్నును తొలగించామని తెలిపారు. 2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు. విజన్ 2047పై ప్రధానంగా కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు.. పెన్షన్లను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది అన్నారు.. సోలార్ పవర్‌లో భాగంగా 20 లక్షల మందికి సోలార్ పవర్ ఇవ్వడంలో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ ను ప్లాన్ చేసే పనిలో కలెక్టర్లు ఉండాలని స్పష్టం చేశారు.. ప్రజల్లో అత్యంత ప్రభావం కలిగించే వ్యక్తి కలెక్టర్.. కెరీర్‌లో కలెక్టర్... చీఫ్ సెక్రెటరీకి ఇవే ముఖ్యం అన్నారు.. ఇక, రొటీన్‌గా ఉంటే ఏడాది అవుతుంది.. మరో నాలుగేళ్లు కూడా గడిచిపోతాయి అన్నారు. ఈ ప్రభుత్వం.. సంక్షేమం.. అభివృద్ధి.. సుపరిపాలన... ఈ మూడు గుర్తుండాలి.. ప్రజలు ఆనందంగా ఉండాలంటే సంక్షేమం కావాలి.. పెన్షన్ల విషయంలో ప్రభుత్వం చాలా ఉదారంగా ఉంది.. కేవలం పెన్షన్ల కోసం ఏడాదికి 33 వేల కోట్లు అవుతోందని వెల్లడించారు. అమరావతి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. ప్రజల్ని ప్రోగ్రెస్ లో భాగస్వామ్యం చేయాలన్నారు.. 20 లక్షల మందికి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు- చేస్తాం.. ఎట్టి పరిస్థితుల్లో కలెక్టర్లు.. సోలార్ రూఫ్ టాప్ పై దృష్టి పెట్టాలన్నారు.. ప్రీ మాన్‌సూన్ పోస్ట్ మాన్‌సూన్ పై దృష్టి సారించాలి.. ప్రతి జిల్లా కలెక్టరు అరకు కాఫీ పై ఫోకస్ చేయాలన్నారు.. మరోవైపు, మే నెలలో తల్లికి వందనం ఇస్తాం.. త్వరలో విధి విధానాలు వస్తాయని తెలిపారు.

26 జిల్లాల కలెక్టర్ల పెర్ఫామెన్స్ పై సమీక్ష

# ఏటీఎం సేవలు మరింత ప్రియం...

## మే 1 నుంచి అమల్లోకి కొత్త నిబంధనలు!



న్యూఢిల్లీ, మార్చి 25,ప్రజావినికిడి:
ఏటీఎం సేవలు మరింత ప్రియం కానున్నాయి. ఎందుకంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఏటీఎం ఇంటర్‌చేంజ్ ఫీజుల పెంపునకు ఆమోదించింది. ఇకపై ఆర్థిక లావాదేవీల కోసం ఏటీఎంలపై ఆధారపడే వినియోగదారులు వారి ఉచిత లావాదేవీ పరిమితిని దాటిన తర్వాత అదనపు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. మే 1 నుంచి కొత్త ఏటీఎం నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఆర్‌బీఐ ఇంటర్‌చేంజ్ ఫీజులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఇకపై ఇతర బ్యాంకు ఏటీఎంలో డబ్బులు విత్‌డ్రా చేస్తే అదనంగా డబ్బులు కట్టాల్సి ఉంటుంది. ఆర్థిక లావాదేవీలకు రూ. 2, ఆర్థికేతర లావాదేవీలకు రూ. 1 మేర ఇంటర్‌చేంజ్ ఫీజు పెంపునకు ఆర్‌బీఐ ఆమోదించింది. ఈ కొత్త ఛార్జీలు మే 1 నుంచి అమల్లో రానున్నాయి. పెరుగుతున్న నిర్వహణ ఖర్చులు తమ వ్యాపారాన్ని ప్రభావితం చేస్తున్నాయని వాదించిన వైట్-లేబుల్ ఏటీఎం ఆపరేటర్ల అభ్యర్థనల మేరకు ఆర్‌బీఐ ఈ ఛార్జీలను సవరించాలని నిర్ణయించింది.ఏటీఎం ఇంటర్‌చేంజ్ ఫీజు అంటే ఒక బ్యాంకు ఏటీఎంను వేరే బ్యాంక్ కస్టమర్ ఉపయోగిస్తే ఆ బ్యాంకుకు చెల్లించాల్సిన ఫీజు. సాధారణంగా ఇది మొత్తం లావాదేవీలో 1 శాతం ఉంటుంది. ఇప్పుడు ఆర్‌బీఐ ఈ ఫీజుల్ని సవరించడంతో ఇంటర్‌చేంజ్ రూ. 17 నుంచి రూ. 19కు పెరిగింది. ఖాతా బ్యాలెన్స్‌ల తనిఖీ వంటి సేవలకు రూ. 6 నుంచి రూ. 7కు పెంచారు. ప్రస్తుతం మెట్రో ప్రాంతాల్లో ఒక బ్యాంకు కస్టమర్ ఇతర బ్యాంకు ఏటీఎంలను నెలలో ఐదు సార్లు ఫ్రీగా వాడవచ్చు. నాన్ మెట్రో ప్రాంతాల్లో నెలకు 3 ఉచిత అవకాశాలు మాత్రమే ఉంటాయి. ఈ పరిమితులు దాటితే ఇంటర్‌చేంజ్ ఫీజు పడుతుంది. ఇక ఇండియాలో డిజిటల్ చెల్లింపుల విలువ 2014 ఆర్థిక సంవత్సరంలో రూ. 952 లక్షల కోట్లుగా ఉందని ప్రభుత్వ డేటా పేర్కొంది. అయితే, 2023 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ సంఖ్య రూ.3,658 లక్షల కోట్లకు పెరిగింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## వార్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు...
# క్షమాపణలు చెప్పిన రాజేంద్ర ప్రసాద్



నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ నెల 28న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో మేకర్స్ ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం నాడు హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆసీస్ మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథిగా విచ్చేశాడు.
అయితే, రాబిన్‌హుడ్ ఈవెంట్‌లో వార్నర్‌పై సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. మాజీ క్రికెటర్‌ను ఉద్దేశించి నటకిరీటి చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. దీంతో నెటిజన్లు ఆయనపై దుమ్మెత్తిపోశారు. ఈ నేపథ్యంలో తాను వార్నర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై తాజాగా రాజేంద్ర ప్రసాద్ స్పందించారు. తాను ఆ వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా చేసినవి కావని, తన మాటలు ఎవరినైనా నొప్పిస్తే సారీ అని అన్నారు.
"నా ప్రాణానికి ప్రాణమైన తెలుగు ప్రేక్షక దేవుళ్లు అందరికీ నమస్కారం. మొన్న రాబిన్‌హుడ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డేవిడ్ వార్నర్ మీద నా నోటి నుంచి అనుకోకుండా ఓ మాట దొర్లింది. అది నేను ఉద్దేశపూర్వకంగా చేసింది మాత్రం కాదు. నా గురించి మీకు తెలియనిది కాదు. ఆ ఫంక్షన్‌కి వచ్చే ముందు మేమంతా కలిసున్నాం. ఎంత అల్లరి చేశామంటే... నితిన్‌ని, అతడ్ని (వార్నర్ ని) మీరంతా నా పిల్లల్లాంటోళ్లు అన్నా.
అనేసి ఊరుకోకుండా నేను వార్నర్‌ని గట్టిగా వాటేసుకొని నువ్వు యాక్టింగ్‌లోకి వస్తున్నావ్‌గా రా నీ సంగతి చెప్తా అన్నా. దానికి మీరు క్రికెట్‌లోకి రండి మీ సంగతి చెప్తా అ ని



వార్నర్ అన్నాడు. ఇలా చాలా అల్లరి చేసి ఆ ఫంక్షన్‌కి వచ్చాం. ఏది ఏమైనా ఐ లవ్ వార్నర్. ఐ లవ్ హిజ్ క్రికెట్. అలానే వార్నర్ మన సినిమాల్ని.. మన యాక్టింగ్‌ని చాలా ఇష్టపడతాడు. నాకు తెలిసి మేము ఒకరికి ఒకరం బాగా క్లోజ్ అయిపోయాం. ఏది ఏమైనా జరిగిన సంఘటన మీ మనసుల్ని బాధ పెట్టి ఉంటే నన్ను క్షమించండి. నేను ఉద్దేశపూర్వకంగా అన్నది కాదు. అయినా కూడా నేను సారీ చెబుతున్నా. అలాంటిది ఇంకెప్పుడూ జరగదు. జరగకుండా చూసుకుందాం" అని రాజేంద్ర ప్రసాద్ అన్నారు.



# జాట్ సర్ ప్రైజ్ కోసం ఇస్మార్ట్ పాప

బాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన యాక్షన్ మూవీ 'జాట్' లో ఒక్కొక్కటిగా ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ బైటకు వస్తున్నాయి. సన్నీ డియోల్ హీరోగా గోపీచంద్ మలినేని డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీకి ఇప్పటికే భారీ క్రేజ్ ఏర్పడింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు థమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి
ఈ చిత్రంలో క్రేజీ విలన్‌గా రణ్‌దీప్ హుడా లుక్‌కి మంచి రెస్పాన్స్ రావడంతో పాటు, ఇటీవల విడుదలైన ట్రైలర్ కూడా ట్రేండింగ్ లో నిలిచింది. సయామీ ఖేర్, రెజీనా కసాండ్రా, వినీత్ కుమార్ వంటి నటులు కీలక పాత్రలు పోషిస్తుండగా.. బాక్సాఫీస్ వద్ద సన్నీ డియోల్ కి ఇది ఓ మాస్ రీ ఎంట్రీ అవుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.ఇక తాజా అప్‌డేట్ ప్రకారం టాలీవుడ్ ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఈ సినిమాలో ఓ స్పెషల్ ఐటెమ్ సాంగ్‌లో నటించబోతున్నట్లు సమాచారం. ఈ మేరకు చిత్ర బృందం ఒక స్పెషల్ మాస్ నెంబర్ రూపొందించిందట. బాలీవుడ్ స్టార్ హీరో మూవీగా పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నభా కనిపించడం ఆమె కెరీర్‌కి కొత్త దిశగా మారవచ్చునన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇస్మార్ట్ శంకర్ అనంతరం ఆమెకు సరైన సక్సెస్ రాలేదు. దీంతో ఈ స్పెషల్ సాంగ్ ద్వారా అటు బాలీవుడ్‌లో, ఇటు సౌత్‌లో తిరిగి ఫోకస్ లోకి వచ్చేందుకు ఇది బెస్ట్ ఛాన్స్ కావొచ్చని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. కరోనా తర్వాత ఒకసారి రోడ్డు ప్రమాదానికి గురై సినిమాల నుంచి బ్రేక్ తీసుకున్న నభా, ఇటీవలే 'డార్లింగ్' సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది. అయితే ఆ సినిమా పెద్దగా ఆకట్టుకోలేకపోయింది.దీంతో మరోసారి గ్లామర్‌కు ప్రాధాన్యత ఇచ్చే పాత్రలవైపు ఆమె ఫోకస్ పెంచింది. ఇప్పుడు జాట్ మూవీ ఐటెమ్ సాంగ్‌తో వచ్చిన ఈ అవకాశాన్ని నభా ఎంతవరకు వినియోగించుకుంటుందనేదే ఆసక్తికరంగా మారింది. ఈ సినిమాను ఏప్రిల్ 10న భారీ స్థాయిలో రిలీజ్ చేయనున్నారు. మాస్ యాక్షన్, హారర్ థ్రిల్ మిక్స్‌తో వస్తున్న ఈ సినిమాలో అన్ని కమర్షియల్ అంశాలూ బలంగా ఉన్నట్లు ఇప్పటికే విడుదలైన కంటెంట్ ఆధారంగా తెలుస్తోంది. నభా నటేష్ స్పెషల్ సాంగ్ కూడా సినిమాకి హైలైట్ అవుతుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. మరి ఈ పాటతో నభాకు మళ్లీ క్రేజ్ వస్తుందా.. లేదంటే మరో గ్లామర్ గెస్ట్ గా మిగిలిపోతుందా అన్నది రిజల్ట్ తర్వాత తేలనుంది.



# ప్రభాస్ కు ఫిదా అయిపోయా
# మాళవిక మోహనన్

ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటానన్న మాళవిక
కేరళ భామ మాళవిక మోహనన్ దక్షిణాదిన హీరోయిన్ గా మంచి గుర్తింపును తెచ్చుకుంది. 2013లో మలయాళ సినిమా 'పెట్టం పోలె'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మాళవిక... మలయాళం, తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో నటించింది. ప్రస్తుతం తెలుగులో ప్రభాస్ కు జోడీగా 'ది రాజాసాబ్' సినిమాలో నటిస్తోంది. దీనికి తోడు 'సర్దార్ 2' అనే తమిళ సినిమా చేస్తోంది.
తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాళవిక మాట్లాడుతూ ప్రభాస్ పై ప్రశంసల వర్షం కురిపించింది. ప్రభాస్ మంచితనం, సహృదయతకు ఫిదా అయిపోయానని చెప్పింది. ప్రభాస్ వంటి గొప్ప వ్యక్తితో నటించడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని తెలిపింది. ఈ సినిమాలో ఛాన్స్ రావడాన్ని లక్కీగా భావిస్తున్నానని... ప్రభాస్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి మించిన ఆనందం ఏముంటుందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటానని చెప్పారు. మరోవైపు హారర్ కామెడీ థ్రిల్లర్ గా 'ది రాజా సాబ్' తెరకెక్కుతోంది.

# బాలీవుడ్ నిర్మాతలు తెలుగు చిత్ర పరిశ్రమను చూసి నేర్చుకోవాలి
### : సన్నీ డియోల్





ప్రముఖ బాలీవుడ్ నటుడు సన్నీడియోల్ టాలీవుడ్‌లో స్థిరపడాలని ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. దక్షిణాది చిత్ర పరిశ్రమలో నటీనటులను గౌరవించే విధానం తనను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు.సన్నీ డియోల్... టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో 'జాట్' చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్ర ప్రమోషన్ ఈవెంట్ లో సన్నీడియోల్ మాట్లాడుతూ, టాలీవుడ్ నిర్మాతల నుంచి బాలీవుడ్ నిర్మాతలు ఎన్నో విషయాలు నేర్చుకోవాలని సూచించారు. దక్షిణాదిలో నటీనటులను గౌరవించే విధానం, సినిమా నిర్మాణంలో వారికున్న స్పష్టత బాలీవుడ్‌కు ఆదర్శనీయమని ఆయన అభిప్రాయపడ్డారు.టాలీవుడ్‌తో కలిసి పనిచేయడం తనకు ఎంతో నచ్చిందని, భవిష్యత్తులో మరిన్ని దక్షిణాది చిత్రాల్లో నటించాలని ఉందని సన్నీడియోల్ అన్నారు. ఒకప్పుడు బాలీవుడ్‌లో దర్శకులు చెప్పినట్లు నిర్మాతలు చేసేవారని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయని, కమర్షియల్ అంశాలకే ప్రాధాన్యతనిస్తుండటంతో ప్రేక్షకులు బాలీవుడ్ సినిమాలపై ఆసక్తి కోల్పోయారని ఆయన విశ్లేషించారు.సన్నీడియోల్ నటిస్తున్న 'జాట్' చిత్రంలో సయామీ ఖేర్, రెజీనా కథానాయికలుగా నటిస్తున్నారు. రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానుంది.

# పవన్‌కళ్యాణ్ గురువు కన్నుమూత
# : హుసైనికి పవన్ నివాళి

%చెన్నై: ప్రముఖ సినీ నటుడు, కరాటే మాస్టర్ షిహాన్ హుసైని(60) మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఎపి ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు ఆయన మార్షల్ ఆర్ట్స్‌లో ఆయన శిక్షణ ఇచ్చారు. అయితే తన గురువు మృతికి పవన్‌కళ్యాణ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వద్ద శిక్షణ తీసుకున్న రోజులను పవన్ గుర్తు చేసుకున్నారు. మార్షల్ ఆర్ట్స్, ఆర్చరీ శిక్షకులు షిహాన్ హుసైని తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు గురయ్యానని పవన్ అన్నారు. ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారని నాలుగు రోజుల క్రితమే తెలిసిందని.. విదేశాలకు పంపించి వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేస్తానని చెప్పినట్లు పవన్





పేర్కొన్నారు. ఆయన్ని కలిసేందుకు ఈ నెల 29న వెళ్లాలని అనుకున్నానని.. కానీ ఈలోపే ఇలా జరిగిపోయిందని బాధపడ్డారు.
తనకు ఎంతో నియమ నిబంధనలతో శిక్షణ ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. తొలుత శిక్షణ ఇచ్చేందుకు హుసైని ఒప్పుకోలేదని.. ఎంతో బతిమాలితే ఒప్పుకున్నారనే విషయాన్ని వెల్లడించారు. తెల్లవారుజామునే వెళ్లి.. సాయంత్రం వరకూ అక్కడ శిక్షణ పొంది బ్లాక్‌బెల్ట్ సాధించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఎంతో స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేసేవారిని అన్నారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. మరణానంతరం ఆయన దేహాన్ని మెడికల్ కాలేజీకి ఇవ్వడం ఆయన ఆలోచన దృక్పథాన్ని వెల్లడించిందన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.




# నా కెరీర్‌లో బెస్ట్ మూవీ 'రాబిన్‌హుడ్'



%హీరో నితిన్, హీరోయిన్ శ్రీలీల జంటగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ రాబిన్‌హుడ్. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకీ కుడుముల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "నేను హీరోని బట్టి కథ రాస్తాను. రాబిన్‌హుడ్ ఐడియా ముందే వుంది. నితిన్‌తో ఫిక్స్ అయ్యాక ఆయనకి తగ్గట్టుగా కథని మలిచాను. రాబిన్‌హుడ్ జర్నీ వండర్‌ఫుల్‌గా జరిగింది. ఇందులో హీరో శారీరక బలం కంటే మానసిక బలం గొప్పదని నమ్మే వ్యక్తి. సినిమాల్లో ఫస్ట్ 20 నిమిషాలు హీరో క్యారెక్టర్‌ను పరిచయం చేయడానికి రకరకాల గెటప్స్ అలరిస్తాయి. 20 నిమిషాల తర్వాత కథ మారిపోతుంది. చాలా డిఫరెంట్ గా ఉంటుంది. ఈ సినిమా నితిన్ కెరీర్‌లో, నా కెరీర్‌లో బెస్ట్ మూవీ అవుతుందని నమ్మకం ఉంది. –ఇందులో ఒక క్యామియో రోల్ ఇంటర్నేషనల్ స్టార్ చేస్తే బాగుంటుందని అనుకున్నాను. నిర్మాతలు ఎవరని అడిగినప్పుడు డేవిడ్ వార్నర్ అని చెప్పాను. నిర్మాత రవి చాలా సీరియస్‌గా ప్రయత్నించి వార్నర్‌ని ఢిల్లీలో కలిసే ఏర్పాటుచేశారు. ఆయన కథ విని ఈ సినిమాకు వెంటనే ఓకే చెప్పారు. ఇందులో శ్రీలీల క్యారెక్టర్ చాలా ఫన్నీగా ఉంటుంది. ఆ క్యారెక్టర్‌లో చాలా ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. –ప్రొడ్యూసర్స్ మొదట పుష్ప సినిమాలో కేతికతో ఒక స్పెషల్ నెంబర్ చేయాలని అనుకున్నారు. కానీ అప్పుడు కుదరలేదు. ఈ సినిమాలో ఆ అవకాశం ఉన్నప్పుడు కేతిక అయితే బాగుంటుందని అనుకుని ఈ సాంగ్ చేయించాం. –ఇక భవిష్యత్తులో తప్పకుండా చిరంజీవితో సినిమా చేస్తాను"అని అన్నారు

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613